www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | సోమవారం 22, డిసెంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసాచారి | సంపుటి : 01 | సంచిక: 211 | పేజీలు: 08 | వెల: 5/

## రైలు టికెట్ల ధరల పెంపు!

- కిలో మీటరుకు 1-2 పైసలు చొప్పున పెంచిన రైల్వే శాఖ.. ఈ నెల 26 నుంచే అమలు
- 215 కి.మీ.లోపు ప్రయాణానికి ఎలాంటి పెంపూ వర్తించదు



**న్యూఢిల్లీ:** రైలు ప్రయాణికుల చార్జీలు పెంచుతూ.. భారతీయ రైల్వే కీలక నిర?యం తీసుకుంది. రైలు స్థాయిని బట్టి కిలో మీటరుకు 1 నుంచి రెండు పైసల చొప్పున పెంచుతున్నట్టు తెలిపింది. ఈ పెంపు ఈ నెల 26 నుంచి అమల్లోకి రానుంది. తద్వారా రైల్వేకు రూ.600 కోట్ల మేరకు అదనపు ఆదాయం సమకూరే అవకాశం ఉందని వివరించింది. 215 కిలోమీటర్ల దూరాన్ని మించి ప్రయాణించే వారికే ఈపెంపు వర్తిస్తుందని రైల్వే శాఖ తెలిపింది. ఆర్డినరీ రైళ్లలో 215 కిలో మీటర్లు దాటి ప్రయాణించే వారికి.. కిలోమీటరుకు 1 పైసా చొప్పున, మెయిల్/ఎక్స్‌ప్రెస్ రైళ్లలో నాన్ ఏసీ, ఏసీ మిగతా 2లో..

# రోడ్డు మీద కాదు..
# అసెంబ్లీలో చర్చిద్దాం రా!

### కృష్ణా, గోదావరి జలాలపై సభలో చర్చకు సిద్ధమా?

- సభకు వస్తే గౌరవంగా చూసుకునే బాధ్యత నాది..
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్
- కృష్ణా జలాల్లో 36శాతం చాలని సంతకం చేసింది కేసీఆరే
- అందుకు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- ఏపీలోని పట్టిసీమ ప్రాజెక్టును పొగిడింది కేసీఆరే
- ఆయన సభలు పెట్టిన చోటల్లా ఆ వీడియోలు ప్రదర్శిస్తాం
- ఉమ్మడి ఏపీలో కంటే కేసీఆర్ పాలనలో ఎక్కువ అన్యాయం
- కరడుగట్టిన నేరస్థుడైనా మారతాడు.. కేసీఆర్ మాత్రం జంకు లేకుండా రంకు మాటలు మాట్లాడుతున్నారు
- కేసీఆర్, కేటీఆర్‌లు ఆర్థిక ఉగ్రవాదులు
- కూలేశ్వరం లేకున్నా తెలంగాణలో రికార్డు స్థాయిలో వరి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 21 (వార్త వేదిక సూర్య):** 'కృష్ణా జలాల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పదేళ్ల పాలనలోనే తెలంగాణకు ఎక్కువ అన్యాయం జరిగింది. కృష్ణా జలాల్లో ఏపీకి 511 టీఎంసీలు (64 శాతం), తెలంగాణకు 299 టీఎంసీలు (36శాతం) చాలు అని సంతకం పెట్టింది కేసీఆరే. ఆ సంతకంతో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాలకు మరణ శాసనం రాసిందీ ఆయనే. ఆ పాపానికి ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి. ఉమ్మడి రాష్ట్రం కంటే కేసీఆర్ సీఎంగా ఉన్న పదేళ్లలోనే తెలంగాణకు నీటి విషయంలో ఎక్కువ నష్టం జరిగింది. కాంగ్రెస్ హయాంలో ప్రారంభమైన భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి, డిండి, ఎస్ఎల్‌బీసీ, సీతారామసాగర్, కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకం... ఇలా కృష్ణా నదిపై ఉన్న ఒక్క ప్రాజెక్టును కూడా పదేళ్లలో పూర్తిచేయలేకపోయారు. అసలు కృష్ణా, గోదావరి జలాల విషయంలో ఇప్పటివరకు ఎప్పుడేం జరిగింది? ఎవరేం చేశారు? అని చర్చించేందుకు జనవరి రెండో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు పెడతాం. కేసీఆర్ రావాలి. చర్చలో పాల్గొనాలి. ఒకరోజు కృష్ణా జలాల మీద, మరో రోజు గోదావరి జలాలపై చర్చిద్దాం. ఒక్కో అంశంపై రెండేసి రోజులు చర్చకు సిద్ధమన్నా సరే' అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణకు ద్రోహం చేసిందే కేసీఆర్ అని... అసెంబ్లీకి వస్తే ఆ ద్రోహిని నిలదీస్తామని అన్నారు. సభలో ఆయన గౌరవానికి భంగం కలగకుండా చూసుకునే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. కేసీఆర్ క్రియాశీల రాజకీయాల్లో లేరని, సభకు వచ్చి చర్చిస్తేనే ఉన్నట్లని వ్యాఖ్యానించారు. రోడ్డు మీద కాదు... అసెంబ్లీలో నీళ్లు-నిజాలపై మిగతా 2లో..

## ఉపాధికి మరింత గ్యారంటీ

- జీ రామ్ జీ పథకం ద్వారా పని దినాల పెంపు
- ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పథకం
- వీబీ- జీ రామ్ జీ పథకంపై వివరణ ఇచ్చిన కేంద్రం
- బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం.. చట్టంగా అవతరణ



**న్యూఢిల్లీ, డిసెంబరు 21:** దేశంలో కోట్లాది మంది గ్రామీణ పేదలు, కూలీలకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ ఆర్ఈజీఏ) పేరును కేంద్ర ప్రభుత్వం మార్చటంతోపాటు అందులో కొన్ని మార్పులు కూడా చేయటంపై పార్లమెంటులో ఇటీవల ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరాలు తెలిపాయి. ఈ పథకాన్ని మోదీ సర్కారు మిగతా 2లో..



భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారి ఆధ్వర్యంలో బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన ఎట్ హోం కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మతో కలిసి పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





> మూడు విడతల్లో ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి చల్లబడింది. ఊరురా కట్టిన ఫ్లెక్సీలు క్రిందికి దిగాయి. మైకుల హెూరు తగ్గింది. గెలిచిన వారి మెడలో దండలు పడ్డాయి. ఓడిన వారు మౌనంగా ఇంటి ముఖం పట్టారు. కానీ గెలిచిన సందర్భంలో విజయోత్సవ ర్యాలీలల్లో వినిపించిన డప్పు చప్పులు ఆగిపోయాక అభ్యర్థుల ఇళ్లలో వినిపిస్తున్న నిశ్శబ్ద రోధనను ఎవరికైనా వినిపించుకుంటున్నారా...

# సంబరాలలో సర్పంచ్‌లు..
# బాధలో ఓడిన అభ్యర్థులు

**ఎలా ఓడి పోయామంటూ అంతర్మథనం...**

**స్థానిక ఎన్నికల్లో గెలుపు-ఓటమిలపై వార్త వేదిక సూర్య ప్రత్యేక కథనం**

**మోత్కూరు, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 11, 14 ,17 మూడు విడతల్లో ముగిసిన స్థానిక సంస్థల ఎన్నికల హడావుడి చల్లబడింది. ఊరురా కట్టిన ఫ్లెక్సీలు క్రిందికి దిగాయి. మైకుల హెూరు తగ్గింది. గెలిచిన వారి మెడలో దండలు పడ్డాయి. ఓడిన వారు మౌనంగా ఇంటి ముఖం పట్టారు. కానీ గెలిచిన సందర్భంలో విజయోత్సవ ర్యాలీలల్లో వినిపించిన డప్పు చప్పులు ఆగిపోయాక అభ్యర్థుల ఇళ్లలో వినిపిస్తున్న నిశ్శబ్ద రోధనను ఎవరికైనా వినిపించుకుంటున్నారా..... పైకి పండగ వాతావరణం కనిపించిన ఈ ఎన్నికల్లో లక్షలు ఖర్చుపెట్టి గెలిచిన, ఓడిన అప్పుల ఊబిలో కూరుకపోయిన అనేక కుటుంబాలు మనోవేదనలో దాగి ఉన్నాయి. గతంలో ఎన్నడు లేని విధంగా అసెంబ్లీ ఎన్నికల తరహాలో కనిపించిన సర్పంచ్ ఎన్నికలు. గ్రామపంచా యతీలే రాష్ట్రానికి పట్టుగొమ్మలంటున్న రాష్ట్ర ప్రభుత్వం..... దీనినే ఆధారంగా తమ గ్రామానికి ఒక్కసారైనా సర్పంచ్ కావాలని సంకల్పంతో యువత మిగతా 2లో..

## కాంగ్రెస్ సర్కారుపై
# పోరాటం చేస్తాం..

- రెండేళ్లు మౌనంగా ఉన్నా.. తప్పదు కాబట్టే బయటకు వచ్చా
- ప్రభుత్వానికి రియల్ ఎస్టేట్ దందా తప్ప.. ఏవీ పట్టడంలేదు
- రాష్ట్రానికి వచ్చే నీళ్లను కూడా కాపాడలేని దద్దమ్మ ప్రభుత్వం
- చంద్రబాబు కుట్రతోనే పాలమూరు ప్రాజెక్టు డీపీఆర్ వెనక్కి
- దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తోంది?
- బీజేపీ మొదటి నుంచీ తెలంగాణకు శనిలా వ్యవహరిస్తోంది
- కాంగ్రెస్, టీడీపీ పాలమూరుకు ద్రోహం చేశాయి
- రాష్ట్రంలో శాంతిభద్రతల్లేవ్.. నేరాలు పెరిగాయి
- అలవికాని హామీలిచ్చి, ప్రజలను రెచ్చగొట్టి మోసం చేశారు
- ఫార్మాసిటీ భూములను అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారు
- కేసీఆర్ చనిపోవాలని తిడుతున్నారు.. వారి నోటికి మొక్కాలె
- ఎంవోయూలకు చంద్రబాబు ఆద్యుడు.. ఇక్కడా అదే విధానం
- వైజాగ్‌లో స్టార్‌హెూటళ్ల వంటమనుషులతో ఎంవోయూలు
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆగ్రహం



**హైదరాబాద్, డిసెంబరు 21 (వార్త వేదిక సూర్య):** "ఇప్పటివరకు ఓ లెక్క.. రేపటి నుంచి మరో లెక్క. నేనే వస్తున్నా.. తోలు తీస్తా. ప్రజలతో కలిసి కాంగ్రెస్ భరతం పడతా" అని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతసేపూ రియల్ ఎస్టేట్ దందా తప్ప.. ప్రజా సంక్షేమం పట్టడంలేదన్నారు. అన్ని రంగాలను కుదేలు చేస్తున్న సర్వభ్రష్ట కాంగ్రెస్ సర్కారుపై పోరాటం చేస్తామని ప్రకటించారు. వారికి ఇన్నిరోజులు అవకాశం ఇచ్చామని, ప్రజలకేదో మంచి చేస్తారని ఇంతకాలం మౌనంగా ఉన్నానని, తప్పదు కాబట్టే బయటకు వచ్చానని తెలిపారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేతల సంయుక్త సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రానికి వచ్చే నీళ్లను కూడా కాపాడలేని దద్దమ్మ ప్రభుత్వమన్నారు. కేవలం 40 టీఎంసీలు చాలునంటూ కేంద్రానికి ఎలా లేఖ రాస్తారని ప్రశ్నించారు. తెలంగాణకు బచావత్ ట్రైబ్యునల్ 90 టీఎంసీల నీటి కేటాయింపులు చేసిందని తెలిపారు. అదనంగా వచ్చేవాటితో కలిపి 165 టీఎంసీల వరకు తీసుకెళ్లవచ్చని, దాంతో పాలమూరులో ఆరున్నర లక్షల ఎకరాలతోపాటు మరో కొంత కలిపి మొత్తం 13 లక్షల ఎకరాలకు నీరు వస్తుందని భావించామని చెప్పారు. తద్వారా పాలమూరు జిల్లాకు ఉపశమనం లభిస్తుందని అనుకున్నామన్నారు. కానీ, కేంద్రం కొత్తగా తాఖీదు ఇచ్చిందని, అందుకు కాంగ్రెస్ ఎందుకు తల ఊపుతోందని మండిపడ్డారు. 45 టీఎంసీలు ఇవ్వమని ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ ఎలా లేఖ రాస్తారని ప్రశ్నించారు. సర్కారుకు సంబంధించి ప్రతి విషయంలోనూ చెక్ చేస్తామన్నారు. అనేక అంశాలపై పోరాడుతున్నామని, భూ దందాలపై కొట్లాడుతున్నామని తెలిపారు.

### ఇక మౌనంగా ఉండేది లేదు..

గోదావరి జలాల దోపిడీ జరుగుతుంటే.. ఎవరి ప్రయోజనాల కోసం చప్పుడు చేయకుండా ఉన్నారని కేసీఆర్ ప్రశ్నించారు. ఇక నుంచి తానే స్వయంగా రంగంలోకి దిగుతానన్నారు. రెండు మూడు రోజుల్లో పెద్ద ఎత్తున సమావేశాలు నిర్వహిస్తామని, ప్రతి ఊరిలో డప్పు కొడతామని, జలదోపిడీపై ఎండగడతామని ప్రకటించారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ఎవరితోనైనా కొట్లాడతామన్నారు. రాష్ట్ర హక్కులను రక్షించుకోవాలని, ఈ విషయంలో తాను మౌనంగా ఉండేదిలేదన్నారు. పాలమూరుపై కేంద్రం తీరును నిలదీస్తామన్నారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో, 20ఏళ్ల టీడీపీ పాలనలో మిగతా 2లో..

## ఉపాధి హామీ పథకానికి
# పేరు మార్చడం సమంజసం కాదు...

- తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్..
- మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేదలకు కూలీలకు భరోసా...
- సంవత్సరాలుగా గడుస్తున్న ఈ పథకం ప్రస్తుతం పేరు మార్చడం అనవసరం..

**మొయినాబాద్ మున్సిపాలిటీ, డిసెంబర్ 21 (వార్తా వేదిక సూర్య):** ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర పేదల ఉపాధిని తీసేందుకే పేరు మారుస్తూ బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనది కాదని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గాంధీజీ పేరును మారుస్తూ కేంద్ర సర్కారు తీసుకున్న నిర్ణయంపై తెలంగాణ కాంగ్రెస్ మండిపాటు తప్పదని ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం అజీజ్ నగర్ గ్రామం చౌరస్తాలో గల మహాత్మా గాంధీ విగ్రహం ఎదురుగా ఏఐసీసీ పిలుపుమేరకు రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పామెన భీమ్ భరత్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి స్పోర్ట్ పర్సన్ గౌరీ సతీష్‌ల అధ్యక్షతన వారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహం ముందు టీపీసీసీ ఆందోళన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు ఈ కార్యక్రమం ఆదివారం అజీజ్ నగర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిగతా 2లో..







## శ్రీ శివ పంచాయతన అభయాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి 14 లక్షల నిధులు మంజూరు

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):



రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో ఆదర్శ కాలనీలో ఉన్న శ్రీ శివ పంచాయతన అభయాం జనేయ స్వామి దేవాలయం అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ద్వారా రూ.14,00,000/- (పద్నాలుగు లక్షలు) నిధులు మంజూరు చేసింది. ఈ నిధులతో దేవాలయంలో నూతన కాంపౌండ్ వాల్ నిర్మాణం మరియు బోర్‌వెల్ ఏర్పాటు చేపట్టనున్నారు. దేవాలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు ఈ అంశాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక కృషితో నిధులు మంజూరు చేయించామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పర్వతల రాజేందర్ తెలిపారు. త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు, స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తూ, నిధుల మంజూరుకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు మీద కాదు.. అసెంబ్లీలో చర్చిద్దాం రా!

(మొదటి పేజీ తరువాయి)

చర్చిద్దామని సూచించారు. 'కేసీఆర్ సభకు రాకుంటే ఆయన చెంచాలతో చ ర్చించాలా? వారికేం తెలుసు' అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం తన నివాసంలో విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

**కేసీఆర్ మారాడేమో అనుకున్నా...**

అసెంబ్లీ ఎన్నికలు అయిన రెండేళ్ల తర్వాత, పార్లమెంటులో గుండుసున్నా అయ్యాక, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓడిపోయాక, పంచాయతీ ఎన్నికల్లో పత్తా లేకుండా పోయాక అయినా కేసీఆర్ బయటికొచ్చారు.. సంతోషం. ప్రజల తీర్పుల తర్వాత అయినా ఆయన మారారేమో అనుకున్నా. కానీ రెట్టించిన ఉత్సాహంతో అబద్ధాలు చెప్పారు. కేసీఆర్‌కు తెలంగాణ ప్రజల జ్ఞాపకశక్తి మీద నమ్మకం లేదేమో కానీ.. నాకు ఉంది. అందుకే కేసీఆర్ చేసిన పాపాలు, ఘోరాలకు ప్రజలు ఎప్పటికప్పుడు ఎన్నికల్లో తీర్పులు ఇస్తూనే ఉన్నారు. కరడుగట్టిన నేరగాడు అయినా కొంత మారతాడు. కానీ, కేసీఆర్ మాత్రం జంకులేకుండా రంకు మాటలు మాట్లాడుతూనే ఉన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 36 శాతం వాటా చాలని శాశ్వతంగా రాసిచ్చేసిందే కేసీఆర్. ఇది దాచిపెట్టి ప్రజలను తప్పుదారి పట్టించే మాటలు మాట్లాడుతున్నారు. మేం వచ్చాకే కృష్ణా జలాల్లో సగం వాటా కావాలని కొట్లాడుతున్నాం.

**ఏపీ జలదోపిడీకి దోహదం చేసిందే కేసీఆర్**

కర్ణాటక నుంచి కృష్ణా నీళ్లు తెలంగాణలోకి ప్రవేశించగానే జూరాల నుంచే ఆ నీటిని ఒడిసిపట్టాలి. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జూరాల నుంచి నీటిని తీసుకోవాలి. కానీ కేసీఆర్ నీరంతా రాయలసీమకు వెళ్లాక అక్కడి నుంచి తెలంగాణకు తీసుకునేలా ఒప్పుకున్నారు. మూతి దగ్గర నుంచి తీసుకోవాల్సింది తోక దగ్గర పెట్టారు. పైపులు, కాంట్రాక్టుల్లో కమీషన్ల కోసం తెలంగాణ ప్రయోజనాలను అమ్మేశారు. పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, మల్యాల, రాయలసీమ ఎత్తిపోతల పథకాలను పొగిడిందే కేసీఆర్. ఏపీ జలదోపిడీకి దోహదం చేసిందే ఆయన. పదేళ్లలో రూ.2 లక్షల కోట్లు సాగునీటి రంగంపై ఖర్చు చేశామన్నారు. ఇందులో రూ.1.80 లక్షల కోట్ల బిల్లులు ఇచ్చామన్నారు. కానీ, కృష్ణా నదిపై ఉన్న భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి, డిండి, ఎస్ఎల్‌బీసీ, సీతారామసాగర్, కొడంగల్-నారాయణపేట ప్రాజెక్టుల్లో ఒక్కటైనా పూర్తిచేశారా? ప్రాజెక్టుల డబ్బులొచ్చే న ల్లా నీ ఇంట్లో ఇప్పుకున్నారు నగదంతా నీ ఇంటికి వచ్చింది. సంగెంబండ ప్రాజెక్టుకు అడ్డంగా ఉన్న బండను పగలగొట్టేందుకు కూడా డబ్బులివ్వలేదు. మేం వచ్చాక నిధులిచ్చాం. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకునాడు తాము 90 టీఎంసీల నీళ్లు అడిగితే.. ఇప్పుడు 45 టీఎంసీలకే ఒప్పుకున్నారని కేసీఆర్ ఆరోపించారు. ఆయన అసలు నికరజలాలు అడగ నే లేదు. కృష్ణా నది నికర జలాల్లో 36 శాతానికి ఒప్పుకోకుండా వాటా పెంచుకుని... అందులోనే ఆ నీటిని అడిగి ఉండొచ్చు కదా! కానీ, 45 టీఎంసీలు మైనర్ ఇరిగేషన్ కింద (నికర జలాలు) అడిగారు. మరో 45 టీఎంసీలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి నుంచి కృష్ణా నదికి పట్టిసీమ ద్వారా నీటిని తరలించినందుకు.. అందులో కూడా వాటాగా అని చూపించారు. దీనిపై పంచాయితీ ఉంది. దీన్ని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి ఆధ్వర్యంలో తెలంగాణ, ఏపీ సీఎంలు సభ్యులుగా ఉండే అపెక్స్ కౌన్సిల్‌లో పరిష్కరించుకోవాలి. కానీ, కేసీఆర్ దీనిపై ట్రైబ్యునల్‌లో కేసువేశారు. దీంతో అది వివాదంలో ఉంది. ఆ కేసు తేలాక కదా ఆ 45 టీఎంసీల నీటి వ్యవహారం తేలేది? అది తేలకుండా ఈ డీపీఆర్ ఏంటి? మెదడుందా? అంటూ కేసీఆర్ మొహంమీద కేంద్ర సంస్థలు ఆ డీపీఆర్‌ను తిప్పికొట్టాయి. కేసీఆర్ ఆ కేసుల పరిష్కారం కోసం పదేళ్లపాటు చేసిందేమీ లేదు. మేం ఫాంహౌంసలో పండుకోకుండా ఢిల్లీలో ఆ కేసుల సంగతి తేల్చేందుకు ప్రయత్నిస్తున్నాం. వరి పంట చేతికొచ్చే సమయంలో వడగళ్ల వానలా కేసీఆర్ ప్రసంగం ఉంది. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు కట్టొద్దని కేసు వేసిన హర్షవర్ధన్‌రెడ్డికే కేసీఆర్ అసెంబ్లీ టికెట్ ఇచ్చారు. ఇది నిజం కాదా?

**తండ్రీ, కొడుకులు ఆర్థిక ఉగ్రవాదులు**

ఆర్థిక వ్యవస్థపై కేసీఆర్ అత్యాచారం చేశారు. కేసీఆర్, కేటీఆర్‌లు ఆర్థిక ఉగ్రవాదులు. గుల్లచేసి నడిబజార్లో నిలబెట్టేశారు. భూకంపం వచ్చాక మిగిలిన శిథిలాల పరిస్థితిలా తెలంగాణ ఆర్థిక వ్యవస్థను చేసేశారు. మేం ఇవన్నీ ఒక్కోటి చక్కపెడుతున్నాం. రూ.26 వేల కోట్ల రుణాలను రీస్ట్రక్చర్ చేశాం. సంసారం చేసేవాడు ఎవరైనా 12 శాతం వడ్డీకి అప్పుతెస్తారా?.. కేసీఆర్ తెచ్చారు. మేం దాన్ని 7.1 శాతానికి తగ్గించాం. అప్పుల చెల్లింపు కాలాన్ని 15 ఏళ్ల నుంచి 35 ఏళ్లకు పెంచాం. దీంతో ఏటా రూ.4 వేల కోట్లు ఆదా అవుతుంది. మరో రూ.86 వేల కోట్ల రుణాలను కూడా రీస్ట్రక్చరింగ్ చేయాలని కేంద్రాన్ని అడుగుతున్నాం. కేసీఆర్ తెచ్చిన అప్పులను తీర్చేందుకే కొత్త అప్పులు చేయాల్సి వస్తోంది.

## రైలు టికెట్ల ధరల పెంపు!

(మొదటి పేజీ తరువాయి)

తరగతుల్లో ప్రయాణించేవారికి కిలో మీటరుకు 2 పైసల చొప్పున టికెట్ ధరలు పెరగనున్నాయి. నాన్‌ఏసీ రైళ్లలో 500 కి.మీ. దూరం ప్రయాణించేవారు.. రూ.10 అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఇక, సబర్బన్, నెలవారీ సీజన్ టికెట్‌లు తీసుకునే వారికి ఈ పెంపు వర్తించదు. కాగా.. ఈ ఏడాదిలో టికెట్ ధరలు పెంచడం ఇది రెండోసారి. ఈ ఏడాది జూలైలో పెంచిన టికెట్ ధరలతో శాఖకు రూ.700 కోట్లకుపైగా అదనపు ఆదాయం చేకూరింది. కాగా, క్రిస్మస్, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా 8 జోన్లలో 244 అదనపు రైళ్లను నడపనున్నట్లు రైల్వే శాఖ తెలిపింది. ప్రయాణికుల అవసరాలు, రద్దీని ద ృష్టిలో పెట్టుకుని ఈ నిర?యం తీసుకున్నట్లు పేర్కొంది. అవసరాన్ని బట్టి మరిన్ని రైళ్లను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించింది. 2014-25 మధ్య కాలంలో 2 లక్షల వ్యాగన్లను సమకూర్చుకున్నట్లు శాఖ వివరించింది. అదేవిధంగా 10 వేలకుపైగా లోకోమోటివ్‌లను పెంచినట్లు తెలిపింది.

## ఉపాధికి మరింత గ్యారంటీ

(మొదటి పేజీ తరువాయి)

'వికసిత్ భారత్- గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)'గా మార్చింది. దీనినే సంక్షిప్తంగా 'వీబీ- జీ రామ్ జీ'గా పిలుస్తున్నారు. ఈ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆదివారం ఆమోదముద్ర వేయటంతో చట్టంగా మారింది. కేంద్రం ఈ పథకం అసలు ఉద్దేశాన్ని చంపేసిందని ప్రతిపక్షాలు ఆరోపిస్తుండగా, ఆధునిక గ్రామీణ అవసరాలకు తగినట్లుగా పథకంలో మార్పులు చేశామని మోదీ సర్కారు చెబుతోంది. ఎంజీఎన్ఆర్ఈజీఏ కంటే ఇది ఉత్తమమైనదని వాదిస్తోంది. ఎంజీఎన్ఆర్ఈజీఏ కంటే జీ రామ్ జీ ఎందుకు ఉత్తమమైదో వివరిస్తూ కేంద్ర ప్రభుత్వ ప్రెస్ ఇనార్మేషన్ బ్యూరో ఒక నోట్‌ను విడుదల చేసింది.

**1.వీబీ- జీ రామ్ జీ బిల్ -2025 అంటే ఏమిటి?**

ఎంజీఎన్ఆర్ఈజీఏ చట్టంలో సంస్కరణలు చేస్తూ తీసుకొచ్చిందే వీబీ- జీ రామ్ జీ బిల్-2025. వికసిత్ భారత్-2047 మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఆధునిక కార్యక్షేత్రాన్ని నిర్మించటమే దీని లక్ష్యం. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేయటానికి సిద్ధంగా ఉన్న కూలీలకు ఈ చట్టం సంవత్సరంలో 125 రోజులు ఉపాధికి హామీ ఇస్తుంది.

**2. ఎంజీఎన్ఆర్ఈజీఏతో పోల్చితే వీబీ- జీ రామ్ ఏ విధంగా మెరుగైనది?**

ఎంజీఎన్ఆర్ఈజీఏ ద్వారా ఒక వ్యక్తికి సంవత్సరంలో 100 రోజులు ఉపాధికి హామీ లభించగా, వీబీ- జీ రామ్ జీ 125 రోజుల ఉపాధికి హామీ ఇచ్చింది. పాత పథకం మాదిరిగా కాకుండా ఈ కొత్త పథకం బలమైన మౌలిక వసతుల కల్పనపై ద ృష్టి పెట్టింది. ప్రధానంగా ప్రజలకు నీటి భద్రత, గ్రామీణ ప్రధాన మౌలిక వసతులు, జీవనోపాధి మౌలిక వసతులు, వాతావరణ పరిస్థితులను స్థిరీకరించే (వాతావరణ మార్పుల వల్ల కలిగే దుష్ప్రభావాలను నిరోధించటం) పనులు అనే 4 అంశాలపై ద ృష్టి పెట్టింది.

# లోకానికి వెలుగును పంచేందుకు యేసుక్రీస్తు జన్మించారు: సిస్టర్ సీ హెచ్ ప్రభావతి

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):

లోకానికి వెలుగును పంచేందుకు కన్య మరియ గర్భమందు యేసుక్రీస్తు జన్మించారని రాజేంద్రనగర్ మన్నా ఫుల్ గాస్పెల్ చర్చ్ పాస్టరమ్మ సిస్టర్ సీ హెచ్ ప్రభావతి తెలిపారు. ఆదివారం మన్నా చర్చ్‌లో నిర్వహించిన ఉమెన్స్ క్రిస్మస్ వేడుకలలో ఆమె ముఖ్య సందేశం ఇచ్చారు. చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిస్టర్ ప్రభావతి మాట్లాడుతూ, పరిశుద్ధాత్మ ద్వారా కన్య మరియ గర్భమును ధరించి యేసుక్రీస్తు జన్మించిన విధానాన్ని బైబిల్‌లో పేర్కొన్న అనేక అంశాల ద్వారా వివరించారు. దేవుని ఆజ్ఞలను నెరవేర్చే సమయంలో ఎదురయ్యే కష్టాలను ధైర్యంగా ఎదుర్కొనాలని ఆమె సూచించారు..క్రైస్తవ్యం అంటే ఆకలితో ఉన్నవారిని ఆదుకోవడం, బీదలకు చేయూతనివ్వడం అని తెలిపారు. దేవుని బిడ్డలు ద్రాక్ష తోటల వలె ఫలప్రదంగా ఉండాలని, దేవునికి ఇష్టమైన వనంగా మారేందుకు ప్రతి క్రైస్తవుడు సిద్ధపడాలని అన్నారు. దేవుని వెలుగులో నడిచినప్పుడే నిజమైన క్రిస్మస్ జరుపుకున్న వారమవుతామని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముందు సిస్టర్ ఝాన్సీ ప్రార్థ





నలు నిర్వహించారు. మహిళా సభ్యులు సిస్టర్ సుష్మిత ప్రశాంత్ నేతృత్వంలో క్రైస్తవ ఆధ్యాత్మిక గీతాలను ఆలపించారు. అనంతరం సిస్టర్ మాధవి డానియల్ ధ్యాన కీర్తనలు చదివి వినిపించారు. సిస్టర్ అనిత శ్రీనివాస్ తన సాక్ష్యాన్ని పంచుకుని దేవుని మహిమను ప్రకటించారు. వందన సమర్పణను సిస్టర్ అమృత సాయిలు నిర్వహించారు. చివరగా మహిళా సభ్యులు చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీ హెచ్ జాన్ మోజెస్, సిస్టర్ సీ హెచ్ ప్రభావతితో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి వేడుకలను ఆనందంగా ముగించారు.

# ప్రతి ఇంట్లో రాజ్యాంగ పుస్తకం ఉండాలి

- ప్రజల్లో శాస్త్రీయ ఆలోచన పెంపొందించే విధంగా గడప గడపకు భారత రాజ్యాంగం పుస్తకం
- పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండ రెడ్డికి రాజ్యాంగ పుస్తకం బహుకరించిన కుంటోల యాదయ్య
- 76వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంట్లో రాజ్యాంగ పుస్తకం ఉండాలి
- స్ఫూర్తి ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు కుంటోళ యాదయ్య

మహేశ్వరం, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):

ప్రజలలో శాస్త్రీయ ఆలోచన పెంపొందించే విధంగా స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గడప గడపకు భారత రాజ్యాంగం



కార్యక్రమం అభినందనీయమని పోచారం మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి,అన్నారు. పోచారం సర్కిల్ పరిధి అన్నోజిగూడలోని మాజీ ఛైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి వ్యక్తిగత



కార్యలయంలో స్ఫూర్తి ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య, భారత రాజ్యాంగం పుస్తకం ను బహుకరించారు. ఈ మేరకు కొండల్ రెడ్డి,మాట్లాడుతూ ప్రజలను మార్పు దిశగా 76వ భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిలో భారత రాజ్యాంగం ఉండాలని, స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గడప గడపకు భారత రాజ్యాంగం చేపట్టడం మంచి పరిణామం మని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగంపై ప్రజలలో విస్తృత మైన అవగాహన కల్పించే విధంగా యువజన సంఘాలు భాగస్వామ్యం కావాలని కోరారు. రాజ్యాంగం పుస్తకం అందుకున్న వారు మరి కొంత మందికి బహుకరించే విధంగా,



ఇలా గొలుసు కట్టుగా ప్రతి ఇంటిలో భారత రాజ్యాంగం ఉండే విధంగా ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. ఈ మేరకు మాజీ ఛైర్మన్ కొండల్ రెడ్డి, తన చేతుల మీదుగా పోచారం మాజీ ఉపసర్పంచ్ ఆకిటి బాల్ రెడ్డి, విక్రమ్, అంజత్ అనే యువజన సంఘం నాయకులకు మిని భారత రాజ్యాంగం బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సభ్యులు లంబ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకానికి పేరు మార్చడం సమంజసం కాదు...

(మొదటి పేజీ తరువాయి)

టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు రాష్ట్రంలోని ఆయా నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు పాల్గొన్నారు ఈ సందర్భంగా ముందుగా మాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ గాంధీజీ పేరును చరిత్ర పూటలో కలిపి కుట్రలు చేస్తున్నారని అన్నారు గాంధీజీ పేరు ఉపాధి హామీ పథకం నుంచి తొలగించడం అంతర్జాతీయ స్థాయిలో బాబూజీ ని అవమాన పరచడమే కాకుండా తగిన విలువలు తగ్గిస్తున్నారని పేర్కొన్నారు గాంధీజీ పేరు మారిస్తే అంతర్జాతీయ స్థాయిలో కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున ధర్నాలు ఉద్యమాలు చేపట్టడం ఖాయమని వారు పేర్కొన్నారు అనంతరం చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ భరత్ తెలంగాణ రాష్ట్ర హోప్ పర్సన్ అధికార ప్రతినిధి గౌరి సతీష్ లు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వానికి కాంగ్రెస్పై దుమ్ము ఎత్తిపోసే ధైర్యం లేదని హెచ్చరించారు ఏది దొరకకపోవడంతో చివరకు కొనసాగుతున్న పేదల కూలీల పనుల పేరు గాంధీజీ అంతర్జాతీయ స్థాయిలో ఉన్న ఉపాధి హామీ పథకాన్ని పేరు



మార్చడం ఎంతవరకు సిగ్గుచేటు తెలుసుకోవాలని సూచించారు ఇప్పటికైనా ఇలాంటి పనికిమాలిన పిల్లర్ మార్చడం మానుకొని పేదల బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేయాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీమ్ భరత్ జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి స్పోకషన్ గౌరీ సతీష్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యులు సత్యనారాయణ రెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి సతీష్ ఏఐసిసి సెక్రెటరీ చర్ల వంచి చందర్ రెడ్డి ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొత్త జైపాల్ రెడ్డి అజిత్ నగర్ గ్రామ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి మండల అధ్యక్షుడు మా అన్నయ్య సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

చేవెళ్ల ఎమ్మెల్యే రాకపోవడంతో చర్చించుకున్న నాయకులు. ఆదివారము మండల పరిధిలోని అజిత్ నగర్ గ్రామంలో జరిగిన టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నిర్వహించిన మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కార్యక్రమంలో సేవలు ఎమ్మెల్యే కాల యాదయ్య రాకపోవడంతో వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఎమ్మెల్యేలు నాయకులు చర్చించుకున్నారు ఆలోచనలో మాట్లాడుకుంటూ ఉండడంతో సభ ముందు ఉన్న నాయకుల్లో ఆలోచనలో ఉన్నారు.

# సంబరాలలో సర్పంచ్‌లు.. బాధలో ఓడిన అభ్యర్థులు

(మొదటి పేజీ తరువాయి)

నుంచి వృద్ధుడు వరకు లక్షల రూపాయలు పోయినా లక్ష్యం నెరవేరాలని ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. గెలుపు లక్ష్యంగా ఓటర్లకు మద్యం, డబ్బులు విచ్చలవిడిగా (అనేక రకాలుగా) ప్రలోభాలకు గురిచేసి కొంతమంది విజేతలు కాగా మరి కొంతమంది ఓటమికి గురికాక తప్పలేదు.

**ఓటమి రాజకీయ పరాజయమే కాదు..**

**సామాజిక సేవలకు శాపంగా నిలిచే...**

ఎన్నికల్లో గెలుపు ఓటమి సహజమే కానీ.. నేటి రాజకీయాల్లో ఓటమి కేవలం అభ్యర్థి పరాజయం కాదు, అది అతని కుటుంబ గౌరవానికి మచ్చగా మారుతుంది. ఎన్నికల కోసం కూడబెట్టిన సొమ్ము తోపాటు భార్య నగలు అమ్మి బరిలో దిగిన అభ్యర్థి ఓడిపోతే ఆ ఇంట్లో పరిస్థితి చెప్పుకోలేని భాధలు వర్ణనాతీతం. పిల్లల చదువులకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న ఈ తరుణంలో ఎందుకు పోటీ చేశావు అని తన భార్య ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక కన్నీటి పర్యంతమయ్యారు. పేదరికంగా ఉండి రాజకీయంగా ఎదగాలంటే ఈ క్లిష్టమైన పరిస్థితి ఒక రాజకీయ నిర్ణయం కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తోంది.

**ఈ పరిస్థితికి బాధ్యులెవరు...**

అప్పుల రాజకీయ వెనుక బాధ్యత ఒకరిది కాదు.... అందరిదీ ఉంది. అతి వ్యయాన్ని ప్రోత్సహించే రాజకీయ పార్టీలు నాయకుడి గుణాన్ని కాకుండా నోటును చూసి.. ఓటు వేసే సమాజం. ఎన్నికల ఖర్చుపై కఠిన మైన పర్యవేక్షణ లేనప్పుడు వ్యవస్థలో ఇవన్నీ (ఈ దుస్థితికి) కారణాలు.

**వేడుకలు క్షణకాలమే అయినప్పటికీ కానీ.....**

ఈ వేడుకలు క్షణకాలమే అయినప్పటికీ కానీ అప్పుల వేదన కొన్ని సంవత్సరాల పాటు వెంటాడుతుంది. ఎన్నికల తర్వాత అభ్యర్థులు ,ఆత్మ హత్యలు గుండెపోటు వార్తలు వినిపిస్తున్నాయి. అది వ్యక్తిగత వైఫల్యం కాదు.. వ్యవస్థ వైఫల్యం ఓటును అమ్మడం వల్ల మన భవిష్యత్ కు మనోవేదన తాకట్టు పెట్టడమేనని ప్రజలు గ్రహించాలి. సేవ చేసే మనసున్న పేదవాడు, చదువుకున్న వాడు కూడా పోటీ చేసేలా ఎన్నికల వ్యయం తగ్గాలి. ఖర్చులు నియంత్రణ కాగితాలకే కాదు.... క్షేత్ర స్థాయిలో అమలుకావాలి. ఎన్నికల్లో గెలుపు ఓటముల ఫలితాలు రాగానే అభ్యర్థులను ప్రజలు సమానంగా చూడాలి.జీవస్మరణ సమస్యగా మార్చ కూడదు. లేకుంటే ప్రజలకు ప్రజాస్వామ్య పండుగలు కొందరికి (ఓటర్లకు) మాత్రమే వేడుకలు... మరికొందరి ఇళ్లల్లో మాత్రం నిరంతరం వేదనగా మిగిలిపోనున్నాయి.

# కాంగ్రెస్ సర్కారుపై పోరాటం చేస్తాం..

(మొదటి పేజీ తరువాయి)

పాలమూరు జిల్లాను కోలుకోలేని దెబ్బకొట్టారని ఆరోపించారు. భీమా ప్రాజెక్టు, తుంగభద్ర ఎడమకాల్వ ద్వారా 174 టీఎంసీల నీరు పాలమూరు జిల్లాకు రావాల్సి ఉందన్నారు. నిజానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటే.. తెలంగాణకు పెను శాపంగా మారిందని, అందులో ఉమ్మ డి పాలమూరు జిల్లా చాలా నిరాదరణకు గురైందని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో నీళు అడగలేదని, అయి నా.. జూరాలను అక్కడే కట్టాలని 70 టీఎంసీల నీటి ని ట్రైబ్యునల్ స్వయంగా కేటాయించిందని పేర్కొన్నారు. ఇదంతా 1974-76 మధ్య జరిగిందని, అప్పటి సీఎం అంజయ్య పునాదిరాయి వేస్తే.. పట్టించుకున్నవారే లేరని అన్నారు.

**గులాబీ జెండా ఎగిరాకే..**

"బ్యారేజీ కట్టారు కానీ, కాల్వలు లేవు.. నీళ్లు పారవు. 2001లో గులాబీ జెండా ఎగిరే వరకు ఇదే పరిస్థితి ఉండేది. పాలమూరు జిల్లాను అప్పటి సీఎం చంద్రబాబు దత్తత తీసుకుని ఇష్టం వచ్చినట్లు పునాదిరాళ్లు వేసుకుంటూ పోయారే తప్ప.. నిర్మాణాలు చేసిందే లేదు. కరా?టక రాష్ట్రానికి రూ.13 కోట్ల పరిహారం ఇవ్వకపోవడంతో అప్పట్లో బాబును ప్రశ్నించాను. తీవ్రమైన విమర్శ లు చేస్తే.. కరా?టకకు పరిహారం చెల్లించి, జూరాల కట్టించాడు.

అయితే 80 వేల ఎకరాలకు పారాల్సిన జూరాల 20 వేల ఎకరాలకు పడిపోయింది. తెలంగాణ వచ్చా క.. పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చాం. నెట్టెంపాడు, భీమా, కల్వకుర్తిని లైన్‌లోకి తెచ్చి 6.50 లక్షల ఎకరాల ఆయకట్టును అందుబాటులోకి తెచ్చాం. మిషన్ కాకతీయలో ప్రాధాన్యమిచ్చి మైనర్ ఇరిగేషన్ సామర్థ్యాలు పెంచాం. వాగులపై చెక్ డ్యామ్‌లు కట్టాం. వీటి ద్వారా మరో 1.50 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చింది. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తూనే.. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని తెరమీద కు తెచ్చాం. అన్ని అనుమతులు సాధించి ప్రక్రియ మొదలు పెట్టేలోపు ప్రభుత్వం మారింది" అని కేసీఆర్ అన్నారు.

**రెండేళ్లలో తట్టెడు మట్టి తీయలేదు..**

రెండేళ్లుగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు తట్టెడు మట్టి తీయడం లేదని, పైసా పనిచేయడం లేదని కేసీఆర్ విమర్శించారు. దీని వెనుక ఎవరి ఒత్తిడి దాగి ఉందని ప్రశ్నించారు. చంద్రబాబు కుట్ర కారణంగానే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు డీపీఆర్‌ను కేంద్రం వెనక్కు పంపిందని ఆరోపించారు. బీజేపీ మొదటి నుంచీ తెలంగాణకు శని అయిందని, కేంద్ర ప్రభుత్వానికి ఎంపీలు అవసరం కాబట్టి చంద్రబాబు మాటలు విని డీపీఆర్‌ను వాపస్ పంపింద న్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు లొల్లి చేయడంలేదని ప్రశ్నించారు. "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ప్రజల మధ్య ఎండగడతాం. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో గ్రామగ్రామాన పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతాం. పోస్టర్ తయారు చేస్తున్నాం. రెండు మూడు రోజుల్లో విడుదల చేస్తాం. భారీ బహిరంగ సభలు నిర్వహించి, నేనే స్వయంగా హాజరవుతా" అని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సర్వభ్రష్ట ప్రభుత్వమని విమర్శించారు. తమ హయాంలో మంచి పద్ధతిలో ప్రభుత్వాన్ని నడిపించామని, ప్రస్తుతం రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయని, పట్టపగలే హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. నేరాల తీవ్రత 20 శాతం పెరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ 420 హామీలిచ్చిందని, అలవికాని హామీలిచ్చి..ప్రజలను రెచ్చగొట్టి మోసం చేశారని ఆయన ఆరోపించారు.




## పాటిమాట్ల గ్రామభివృద్ధికి నిరంతరం తోడ్పాటు అందిస్తా..

**- సర్పంచ్ బండరమ విజయ్ రెడ్డి**



**మోత్కూరు, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):** పాటిమట్ల గ్రామభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆ గ్రామ నూతన సర్పంచ్ బండ రమబిబి విజయ్ రెడ్డి అన్నారు అదివారం నాడు పాటిమాట్ల గ్రామంలో ఆమె విలేఖరులతో మాట్లాడుతూ గ్రామంలో పేరుకు పోయినా సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు వచ్చిన తమ దృష్టికి నేరుగా తీసుకురావచ్చునని గ్రామస్తులు, అధికారుల సహ కారంతో మండలంలో పాటిమట్ల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు.

## 70 ఏళ్ల నిండిన పెన్షనర్స్‌లకు సన్మానం

**మోత్కూరు, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):** 70 ఏళ్లు నిండిన ప్రభుత్వ ఉద్యోగులకు జాతీయ పెన్షనర్ల దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం నాడు స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఆ సంఘం ఆధ్వర్యంలో శాలువాలను కప్పి సన్మానం చేసినట్లు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్ష కార్యదర్శులు బద్దం యాదిరెడ్డి, ఆకవరం వల్లభాయ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 70 ఏళ్ళు నిండిన ఉద్యోగులు తన చిన్నతనంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఉద్యోగాలు సాధించారని వారి సేవలను గుర్తించవల్సిన అవసరం రిటైర్ ఉద్యోగుల సంఘంపై ఉందన్నారు. సన్మానం



పొందిన వారిలో నిలిగొండ బిక్షపతి, సూరోజు భాస్కరాచారి గట్టు అరుణాదేవి, పులకరపు సోమమ్మ, యాదగిరి కమల,ఉన్నారు. రిటైడ్ ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా ఇటీవల నియామకమైన అవిశెట్టి ఆవిలిమల్లు ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు గుర్రం లక్ష్మి నర్సింహ్మా రెడ్డి, వారాల యాదగిరి, బయ్యని వెంకటేశ్వర్లు, తోగిటి మనోహారచారి,,యాదగిరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పాటిమాట్ల గ్రామ సర్పంచ్‌కు బండ రమ విజయ్ రెడ్డిలను సన్మానం

**-సన్మానించిన బీసీ రిజర్వేషన్ సాధన సమితి నాయకులు**

**మోత్కూరు, డిసెంబర్ 21 (వార్తా వేదిక సూర్య):** మండలంలోని పాటిమాట్ల గ్రామ సర్పంచ్‌గా ఇటీవల స్థానిక ఎన్నికల్లో బండ రమ విజయ్ రెడ్డి విజయం సాధించారు. ఆమె విజయం పట్ల బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బి.ఆర్.ఎస్.ఎస్) నాయకులుహర్షం వ్యక్తం చేశారు. ఆదివారం నాడు ఈ మేరకు పాటిమాట్లలో ఆ సంఘం నాయకులు ఆమె"ను మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత తదితరులు ఉన్నారు.



## "చెత్త బండి వస్తలేదు.. మోరీలు తీస్తలేదు"..

**సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్‌పై స్పందించిన మున్సిపల్ అధికారులు...**

**హర్షం వ్యక్తం చేస్తున్న వడ్డెర కాలనీ వాసులు..**

**మోత్కూరు, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):** స్థానిక వడ్డేరకాలనీకి చెత్త బండి వస్తాలేదు.. మోరీలు తీస్తాలేదు...అని మన మోత్కూర్ వాట్సాప్ గ్రూప్ (సోషల్ మీడియా వేదికగా) ఆ కాలనీకి చెందిన ఓ






వ్యక్తి ఆదివారం నాడు చెత్త పేరుక పోయిన ఫోటోలు పోస్ట్ చేయ డంతో వెంటనే స్పందించిన మున్సిపల్ అధికారులు తమ సిబ్బందితో ఆ కాలనీకి చెత్త వాహనాన్ని పంపించి... చెత్తను, మోరీలను పూర్తిగా శుభ్రపరచడంతో ఆ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తమ కాలనీకి ప్రతిరోజు చెత్త వాహనం వచ్చేలా చొరవ చూపాలని కోరారు.

# నూతన విద్యా విధానం ఎన్ఈపి -2020 అమలు చేయకూడదు

**టిఎస్‌టియుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎస్‌టిఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి చావా రవి**

**వలిగొండ, డిసెంబర్ 21 (వార్తా వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం అమలు చేయకూడదని, అమలు చేయని రాష్ట్రాలకు బడ్జెట్లో కోతల కోయడం సరైంది కాదని టి ఎస్ టి యు ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , ఎస్ టి ఎఫ్ ఐ ప్రధాన కార్యదర్శి చావా రవి అన్నారు. కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి కన్నా పథకాల పేర్లు మారుస్తూ, అమాయక ప్రజలలో వివిధ రకాల సెంటిమెంట్లను రగులుస్తూ కాలయాపన చేస్తుందని, ఉపాధి హామీ పథకం పేరును మార్చి రావలసిన నిధులలో కోత విదించడం, కార్మికులకు ఉపాధి లేకుండా చేయడం వలన వారి పిల్లలు విద్యాభ్యాసానికి దూరమవుతున్నారని అన్నారు.29 కార్మిక చట్టాలను 4 చట్టాలుగా కుదించి, వారికి కనీస హక్కులు బతికే పరిస్థితులు లేకుండా చేసి, కార్పొరేట్లకే లాభాలు చేకూరేలా చట్టాలు చేయడం దారుణం అన్నారు, దేశంలోని ప్రజలందరి చేత ఎన్నుకోబడినటువంటి కేంద్ర ప్రభుత్వం బడా పారిశ్రామికవేత్తలకే అనుకూలంగా ప్రయోజనకరంగా వ్యవహరించడం అన్యాయమన్నారు. శాశ్వత ఉద్యోగులను నియమించే ప్రణాళికలు చేయకుండా కాంట్రాక్ట్ అవర్ సోర్సు విధానాన్ని ప్రోత్సహించడం దారుణం అన్నారు. 2010 సంవత్సరం కంటే ముందు నియమించబడిన ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష తప్పనిసరి ఉత్తీర్ణత సాధించాలని లేనిచో ఉద్యోగ నుండి తొలగిస్తామనడం, 15 సంవత్సరాల నుండి మిన్న కుండా ఉండి ఇప్పుడు ఆకస్మాత్తుగా ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేయడం, ఈ అంశంలో న్యాయవ్యవస్థ తీరు అనుమానాస్పదంగా ఉందన్నారు. దీని మూలంగా దేశవ్యాప్తంగా 25 లక్షల మంది ఉపాధ్యాయులపై ప్రభావం పడుతుందన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ముందుగానే TSUTF, ఎస్ టి ఎఫ్ ఐ పలు కార్యక్రమాలు చేపట్టిందన్నారు, టెట్ విషయమై భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి విషయం ప్రస్తావించిన సందర్భంలో దాన్ని ఆయన పార్లమెంటులో చర్చకు తీసుకురావడం ప్రశంసనీయమని, ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయమై లోక్ సభలో, రాజ్యసభలో పలువురు పార్లమెంటు సభ్యులు ప్రస్తావించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం శోషనీయమన్నారు. టెట్ మినహాయించాలని కోరుతూ ఎస్‌టిఎఫ్ ఐ ఆధ్వర్యంలో 5 ఫిబ్రవరి 2026న వాచ్ టు పార్లమెంట్ కార్యక్రమం




నిర్వహిస్తున్నామన్నారు.

దేశంలో స్వతంత్రంగా పనిచేయాల్సిన వ్యవస్థలన్నీ కేంద్ర ప్రభుత్వ మౌత్ పీసులుగా పనిచేస్తున్నాయని విమర్శించారు. వివిధ రకాల హిందీ పేర్లతో పాఠశాలల్లో రోజుకు కార్యక్రమాన్ని నిర్వహించమని ఒత్తిడి చేస్తూ అసలు బోధనకు సమయం లేకుండా చేస్తున్నారు, ఉపాధ్యాయులపై రకరకాల రిపోర్టుల పేరుతో, శిక్షణల పేరుతో తీవ్ర ఒత్తిడి కలిగిస్తున్నారు. ఈ రకంగా విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడం సబబు కాదని తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో 420 హామీలు ఇవ్వడం జరిగింది, విద్యా వ్యవస్థకు సంబంధించి ఇంతవరకు ఒక్క హామీ కూడా నెరవేర్చకపోవడం, 2023 నుండి అమలు చేయవలసిన పి.ఆర్.సి ఊసెత్తకపోవడం, ఉద్యోగుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేయడం కోసం నెలకు 700 కోట్లు ఇవ్వడం, రిటైర్ అయి రెండు సంవత్సరాలు గడుస్తున్నా బెనిఫిట్స్ అందకపోవడం అన్యాయమని, ఒకేసారి 10000 కోట్ల రూపాయలు కేటాయించి వన్ టైం సెటిల్మెంట్ చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోనే ఏ ఉపాధ్యాయ సంఘం చేయనటువంటి చక్కని క్రియేటివ్ పథకం ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ అని, టిఎస్‌టియుఎఫ్ మాత్రమే నిర్వహిస్తుందని , ఇప్పటివరకు మరణించిన 50 మంది సభ్యులకు మూడు కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని చెప్పడానికి గర్వ పడుతున్నామన్నారు. జిల్లా కేంద్రంలో భవన నిర్మాణం పూర్తి చేయాలని, మండల కమిటీలను పటిష్టం చేస్తూ, ఉమ్మడి నల్గొండ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ, గత సంవత్సరం సాధించని లక్ష్యాలను సాధిస్తూ ముందుకెళ్లాలని సూచన చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య గారి ఆధ్వర్యంలో వలిగొండలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు గారు, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర చారి గారు, మమత గారు, కోశాధికారి బొమ్మగాని ముత్యాలు, జిల్లా కార్యదర్శులు శ్రీనివాస్, కంచి రవికుమార్, సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ కుమార్ , సీనియర్ నాయకులు మట్టా రెడ్డి , మోహన్ రెడ్డి, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, టి ఏ పి ఆర్ ఏ భువనగిరి జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రఘునాథపురం శ్రీ వెంకటేశ్వర ఆలయంలో వైభవోపేతంగా కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

**యాదాద్రిభువనగిరి, డిసెంబర్ 21 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాదాల చెంత నుండి అతి చేరువలోనున్న రఘునాథపురంలో వేంచేసియున్న కలియుగ ప్రత్యక్ష దైవం భక్తుల పాలిట కొంగు బంగారం కోరిన కోరికలు తీర్చే అతి మహిమాన్వితమైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు అదివారం పర్వదినాన్ని పునస్కరించుకొని ఆలయ అర్చకులు శ్రీమాన్ చక్రవర్తుల శ్రీనివాస చార్యులు ప్రభాత వేళ తిరుప్పావై సేవా కాలం శ్రీ గోదాదేవి అమ్మవారి వ్రత పర్వం మార్గాలి పశురాల పఠనం శ్రీ గోదా రంగనాథ స్వామి వారికి అష్టోత్తర శతనామార్చనలు ప్రత్యేక పూజలు వైష్ణవ



సాంప్రదాయరీతిలో ఘనంగా నిర్వహించారు అమ్మవారికి తిరుప్పావై సేవా కాలం కార్యక్రమం మహిళల మంగళ హారతులతో భక్తుల గోవింద నామస్మరణతో భజనలతో పాశురాల పఠనం చేస్తూ శ్రీ స్వామివారికి అమ్మవార్లకు మంగళ హారతులతో మంగళ నీరాజనాలు పాడుతూ తులసి దళాలను సమర్పణ చేశారు.

ధనుర్మాస వైభవాన్ని తిరుప్పావై ఆరవ పాశుర విశిష్టతను ఆలయ అర్చకులు భక్తులకు ఈ విధంగా వివరించారు, ఆలయం లో అత్యంత వైభవోపేతముగా నిర్వహిస్తున్నటువంటి ధనుర్మాస ఉత్సవములో భాగంగా ఈరోజు 6వ రోజు. పాశురం

"పుళ్ళుం శిలంబిన కాణ్... ఉళ్ళం పుగుందు కుళిర్ందేలో రెంబావాయ్"

భగవద్ కైంకర్యంలో అప్పుడే ప్రవేశించిన సౌందర్యవతి ఆయన గోపాంగనను మిత్ర సమూహములోకి చేర్చుకున్నారు. పక్షులకు ఉండ బడే కాల జ్ఞానం తూచా తప్పకుండ పాటిస్తాయి అలానే మనము కూడా ఈ కాలాన్ని వృధా చేయక మంచి జ్ఞానాన్ని సంపాదిం చుకోవాలి. శకటాసుర సంహారం, పూతనా సంహారాన్ని ఈ పాశురం లో వర్ణించారు, అని ఆరవ పాశుర తాత్పర్యాన్ని వివరిస్తూ ఆండాళ్ దివ్య తిరువడిఘళే శరణం అంటూ అమ్మవారిని కీర్తిస్తూ ఆరవ పాశుర విశిష్టతను భక్తులకు తెలియ జేశారు, అనం తరం భక్తుల గోత్ర నామాలతో అర్చనలు శ్రీ స్వామివారికి అమ్మ వార్లకు విజ్ఞాపన చేస్తూ భక్తుల కోరికలు సంకల్పాలు నెరవేరాలని విన్నవించారు అనంతరం నైవేద్య నివేదనలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు సమర్పణ చేశారు.

ఈ కార్యక్రమంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారి అమ్మవారి సేవలో తరించారు.

# అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధిత కుటుంబానికి రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం..

**మోత్కూరు, డిసెంబర్ 21 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన శ్రీరామోజు సత్యనారాయణ చారి కుటుంబానికి రెడ్ క్రాస్ సొసైటీ,స్థానికులు అండగా నిలిచారు. ప్రమాదవశాత్తు జరిగిన ఈ ఘటనలో ఇంట్లో ఉన్న వస్తువులు, నిత్యావసర సరుకులు పూర్తిగా దగ్ధమవ్వగా, ఆదివారం రెడ్ క్రాస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీ నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో పలువురు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి 25 కిలోల బియ్యం, వంట సామాగ్రి, దుప్పట్లను అందజేశారు. మున్సిపాలిటీకి చెందిన పోచం మధు(ఎన్.ఆర్.ఐ) అందించిన, 5,000 నగదును కూడా లక్ష్మీ నర్సింహ్మారెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, స్థానికులు పోలినేని స్వామి రాయుడు,బొల్లు యాదగిరి, కల్లెం నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.





ఆపద సమయంలో తమను ఆదుకున్న ప్రతి ఒక్కరికీ బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ చేసిన మహమ్మద్ ఇలియాస్

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 21 (వార్తా వేదిక సూర్య):** రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కుమారుడు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా భువనగిరి పట్టణంలో ప్రభుత్వ గురుకుల హాస్టల్ విద్యార్థులకు మొహమ్మద్ ఇలియాస్ ఆధ్వర్యంలో చలికాలం దుప్పట్ల పంపిణీ చేశారు.

ఈకార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ ఈరపాక నరసింహ 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ అండెం పృథ్వీరాజ్ లు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో 2011 సం,లో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి మరణించి నేటికి 14 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా రాష్ట్ర రోడ్లు భవనాల సీనిఆటోగ్రాఫి శాఖమాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన ఏకైక కుమారుడు అకాలంగా మృతి చెందడంతో అతని జ్ఞాపకార్థం కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఏర్పాటు చేసి





తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంతోమంది పేద విద్యార్థులకు మరియు నల్గొండ పట్టణంలో ప్రభుత్వ ఇంటర్ కళాశాల భవనాన్ని తన సొంత నిధులతో నిర్మాణం చేయించి ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎంతో మంది పేద విద్యార్థులకు డిగ్రీలు పీజీలు ఎంపీబీఎస్ బీటెక్ పైలెట్లుగా చదువుతున్న విద్యార్థులకు ఆర్థికంగా ప్రతిక్ రెడ్డి ఫౌండేషన్ భరోసా కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాకునూరి మహేందర్ వడిచర్ల శరత్ యాదవ్ ఉత్తేజ్ గౌడ్ సందీప్ రెడ్డి గురుకుల హాస్టల్ వైస్ ప్రిన్సిపల్ సార్ గారు టీచర్లు ఇన్నయ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గుట్టలో ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):** యాదగిరిగుట్టలో ఆదివారం ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు వైఎస్ఆర్సిపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు వడ్లోజు వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ పార్టీ అధికార ప్రతినిధి ప్రముఖ సినీనటి శ్యామల హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తిరిగి ఆంధ్రప్రదేశ్లో వైఎస్ఆర్సిపి అధికారంలోకి రావడం ఖాయమని వైయస్ జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు యాదగిరిగుట్టలో ఇంత పెద్ద ఎత్తున వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా రెండు తెలుగు రాష్ట్రాలలో జగన్ జన్మదిన వేడుకలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని అన్నారు జగన్ ఏపీ సీఎంగా ఉన్నప్పుడు ఏపీలో పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందని అన్నారు



తిరిగి ఆయన సీఎం కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని ఆమె అన్నారు ఈ సందర్భంగా పేదలకు ఉచితంగా పెద్ద ఎత్తున చీరలను దుప్పట్లను పంపిణీ చేశారు విద్యార్థిని విద్యార్థులకు నోటుబుక్కులు



పెన్సిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులతో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాలి

**ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్**
**జిల్లా అధ్యక్షులు గుర్రాల బాలకృష్ణ ముదిరాజ్**

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):** ఇటీవల జరిగిన ఎన్నికల్లో గెలిచిన ముదిరాజ్ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన బెదిరిపోయిన యాకమ్మ వెంకటేష్ ముదిరాజ్ ని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుర్రాల బాలకృష్ణ ముదిరాజ్ గారు సన్మానించారు.అనంతరం మాట్లాడుతూ ముదిరాజ్ లు రాజకీయంగా ఎదగాలని అన్ని రంగాలలో ముదిరరాజ్ లు వెడకబడి ఉన్నారని ఇకముందు అయినా అన్ని రంగాలలో సామాజికంగా, రాజకీయంగా ఆర్థికంగా బలపడాలని కోరారు.





### మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చడాన్ని నిరసిస్తూ

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నగాంధీ పార్క్ ఎదురుగా నిరసన కార్యక్రమం మోడీ కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చడాన్ని నిరసిస్తూ తెలం గాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య , భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, భువనగిరి పట్టణంలో గాంధీ పార్క్ ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంకుశ పాలనకు ప్రజలు చమర గీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ఆనాటి యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్నిటిని పేర్లు మార్చుక ంటూ వాటి ఆనవాళ్లు లేకుండా చేస్తున్న దుశ్చర్యను ప్రజలు గమనిస్తున్నారని ఈ దేశ స్వతంత్రం కోసం పోరాటం చేసి జాతిని ఎంత ఐక్యం చేసి శాంతి అహింసా మార్గంలో స్వతంత్రం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ పేరును కూడా రూపుమాపడం కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను దేశవ్యాప్తంగా మేధావులు ఉపాధ్యాయులు జర్నలిస్టులు విద్యార్థులు మహిళలు అందరు గమనిస్తున్నారని అతి త్వరలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్తారని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మహాత్మా గాంధీ పేరు కొనసాగింపు చేసేంతవరకు అంచలవారిగా ఉద్యమాలు చేపడతామని అన్నారు.

### ఎవరైనా కాంగ్రెస్ నాయకులు జోలికి వస్తే

# ఊరుకునేది లేదు : వత్తుల రఘుపతి

- **306లో భూములు కోల్పోయిన రైతులకు అన్యాయం చేసిన ఎమ్మెల్యే సబిత ఇంద్ర రెడ్డి**
- **సబితా ఇంద్రారెడ్డి మా కాంగ్రెస్ నాయకుల జోలికి వస్తే ఊరుకునేది లేదు : కాకి ఈశ్వర్**



**మహేశ్వరం, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండల కేంద్రంలోని కాకి ఈశ్వర్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రఘుపతి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక అలాగే మా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, హయంలో మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కేఎల్ఆర్, తీసుకొస్తున్నటువంటి అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక మహేశ్వరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్‌కి పోటీ చేసిన కాకి ఈశ్వర్ ముదిరాజ్,ను కక్ష పూర్వకంగా బిఆర్ఎస్ నాయకులు అందరూ ఏకమై కాకి ఈశ్వర్,పై కొన్ని తప్పుడు ప్రచారం చేసి గ్రామస్తులకు మబ్బు పెట్టి ఓట్లు వేయించుకున్నారు కాకి ఈశ్వర్, గెలిస్తే బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అక్రమాలు భూ కబ్జాలు ఇలాంటివి ఇంకా ఎన్నెన్నో అక్రమాలను బయటపెడతాడని కక్ష పూర్వకంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో పని చేసిన కాకి ఈశ్వర్ సర్పంచి అయ్యి ఆమె పక్కన కూర్చోవాల్సి వస్తుందని. ఆమె దగ్గర ఉన్న ఏ ఒక్కరు ఎదగడానికి ఉండదు . గతంలో నేను కూడా సర్పంచిగ పోటీ చేస్తే నన్ను కూడా ఇలాగే చేశారు, సబితా ఇంద్రారెడ్డి, నీవు కాంగ్రెస్ పార్టీలో నుంచి గెలిచి టీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లలేదా మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటే మీకు అంత చులకనగా ఉందా ఇప్పటికైనా తెలుసుకో సబితా ఇంద్రారెడ్డి, మాపై చేస్తున్న అరాచకాలు మీ నాయకులు చేస్తున్న అక్రమాలను బయటపెడతాం మీలాగా ఓటర్లకు డబ్బులు పంచి మద్యం పంచి వాళ్లను భయభ్రాంతులకు గురిచేసి ఓటు వేయించుకుని సర్పంచ్ గెలుచుకున్నది ముఖ్యం కాదు గెలిచింది కాదు మీరు కూడా మీ ఎమ్మెల్యే పదవి కోసం గతంలో కుల సంఘాలకు అలాగే రోడ్డుపై దుకాణాలు కోల్పోయిన వారికి ప్లాట్లు ఇస్తానని చెప్పి ఎమ్మెల్యేగా గెలిచా వు గెలిచిన తర్వాత ఏమైంది ప్లాట్లు ఇవ్వలేదు వాళ్లకేదో పట్టా సర్టిఫికెట్ ఇచ్చారు కబ్జా చూపించలేదు ఇప్పటివరకు ఏమైంది మీ టిఆర్ఎస్ వాళ్ళు చేస్తున్న రాజకీయం ఇది ప్రజలను మోసం చేసి మీరు పదవులు చేస్తున్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాదు చెప్పిన మాట చేసి చూపిస్తుంది అని సబితా ఇంద్రారెడ్డి,కి తెలియజేశారు. కాకి ఈశ్వర మాట్లాడుతూ నాపై బి ఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి నవీన్ ఓడిపోతాడని తెలిసి వాళ్లు అన్ని సర్వేలు చేయించుకుని సర్వ ప్రకారం కాకి ఈశ్వర్,గెలుస్తాడని తెలుసుకొని కాకి ఈశ్వర్, సర్పంచిగా గెలిస్త మేము చేస్తున్న అక్రమాలు అరాచకాలు బయటికి తీస్తాడని ప్రజలకు రాత్రికి రాత్రి డబ్బులు పంచి మాపై విమర్శమైన తప్పుడు ప్రచారం చేసి ఓటు వేయించుకున్నారు కానీ నేను ఓడిపోయినా గ్రామానికి సేవ చేస్తా మేము అధికారంలో ఉన్నాం కాబట్టి గ్రామానికి అభివృద్ధి పనులు తీసుకొస్తాను కానీ టిఆర్ఎస్ నాయకులను ఏ ఒక్కరిని నాపై తప్పుడు సర్వే గానీ తప్పుడు ప్రచారం చేసిన వాళ్లను వదిలిపెట్టే ప్రసక్తే లేదని అవసరమైతే ఎన్నికల అధికారి దగ్గరికి వెళ్లి నాపై తప్పుడు ప్రచారం చేసిన బి ఆర్ఎస్ నాయకులపై కఠినమైన చర్య తీసుకుంటానని కాకి ఈశ్వర్, మీడియా ముఖ్యంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కున యాదయ్య. వత్తుల రఘుపతి. కాకి ఈశ్వర్ ముదిరాజ్. శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్. జావీద్. బంగారు గళ్ళ లాజర్. వార్డు మెంబర్ మక్కాజి. దోమ శ్రీనివాస్ రెడ్డి, జంగయ్య, సుభాష్, చందు, దేవేందర్, చందు ముదిరాజ్, సేవాదళ్ అధ్యక్షుడు హరికృష్ణ ముదిరాజ్. మహేశ్వరం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఆఫీసర్లా? లేక సెక్యూరిటీ ఆఫీసర్లా?

### మణికొండలో దోమల బెడదపై ప్రజల ఆగ్రహం

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):** మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని నిక్నాంపూర్, అలకాపూర్ టౌన్‌షిప్ చుట్టుపక్కల నివసిస్తున్న స్థానిక ప్రజలు గత కొన్నేళ్లుగా తీవ్రమైన దోమల బెడదను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు, అప్పటి ప్రజాప్రతినిధులకు వినతులు చేసినా సంబంధిత అధికారులు, నాయకులు ఎలాంటి స్పందన చూపకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీకి చెందిన స్థానిక నాయకులు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, ఏర్పుల శ్రీకాంత్, సంగం శ్రీకాంత్, బొడ్డు శ్రీధర్, మొహమ్మద్ ఆరిఫ్, భాను చందర్, మాల్యాద్రి నాయుడు తదితరులు మున్సిపల్ అధికారుల తీరును తీవ్రంగా దుయ్యబట్టారు. ప్రజల సహకారంతో ఇటీవల నిరసన కార్యక్రమాలు చేపట్టిన నేపథ్యంలో, ఎన్నికలు సమీపిస్తున్నాయనే కారణంతో గతంలో ఎప్పుడూ ఈ సమస్యను



పట్టించుకోని కొంతమంది నాయకులు దోమలకు నిలయంగా మారిన నిక్నాంపూర్ పెద్ద చెరువు ప్రాంతాన్ని సందర్శించడం కేవలం కంటి తుడుపు చర్యేనని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ పర్యటనకు జీహెచ్ఎంసీ మణికొండ సర్కిల్ మున్సిపల్ అధికారులు 'సెక్యూరిటీ ఆఫీసర్ల' మాదిరిగా హాజరుకావడం సిగ్గుచేటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

ఐదు సంవత్సరాల క్రితం ఏర్పడిన మణికొండ మున్సిపల్ కౌన్సిల్‌లో దోమల నివారణ, మురుగునీటి నిర్వహణ వంటి కీలక అంశాలను కనీసం చర్చకైనా తీసుకురాని వారు, ఇప్పుడు ప్రజలను ఉద్ధరిస్తామనే తీరులో పర్యటనలు చేయడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమేనని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

మున్సిపల్ శాఖ పనితీరుపై ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొని ఉన్న నేపథ్యంలో, ఎలాంటి అధికారిక హోదా లేని మాజీ ప్రజాప్రతినిధులకు కొమ్ము కాయకుండా, వారి అడుగులకు మడుగులు ఒత్తకుండా ప్రభుత్వ అధికారులు ప్రజా అవసరాలను గుర్తించి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని స్థానికులు హితవు పలుకుతున్నారు. లేనియెడల పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారి, మణికొండ మున్సిపల్ సర్కిల్ కార్యాలయాన్ని ప్రజలు మూకుమ్మడిగా ముట్టడించే పరిస్థితి తలెత్తకముందే అధికారులు జాగ్రత్త పడాలని హెచ్చరిస్తున్నారు.

## లోక్ అదాలత్ ద్వారా

# 481 కేసులు పరిష్కారం

**రామన్నపేట, డిసెంబర్ 21 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట కోర్టు పరిధిలో మొత్తం 481 కేసులకు పరిష్కారం లభించింది. ఆదివారం నాడు రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జ్ జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష, సెకెండ్ క్లాస్




మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి డి.సత్తయ్యలు కలిసి కోర్టు హాల్‌లో జాతీయ లోక్ అధాలత్ ను నిర్వహించారు. రామన్నపేట జ్యుడిషియల్ సంబంధించి రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగుడూరు స్టేషన్ పరిధిలో క్రిమినల్ కేసులు 112, ప్రీ లిటికేషన్ కేసులు 02, బ్యాంక్ కేసులు 09, ఇతర పిట్టి కేసులు 358 పరిష్కరించుకున్నారు. బ్యాంక్ కేసులు ద్వారా 5,95,169/- రూపాయలు అమౌంట్ రికవరీ చేయబడినట్లు తెలిపారు. అనంతరం జడ్జీ మాట్లాడుతూ క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితులలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకోవడం బదులు రాజమార్గమే యాజమార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ ఆధాలత్ వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ లు, పలు మండలాల ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్లు, వివిధ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, కోర్టు సిబ్బంది, లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఆరట్టు ఉత్సవం

**యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 21 (వార్తా వేదిక సూర్య):** భువనగిరి పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం శబరి నగర్ లో ఆలయ చైర్మన్ అయిత రాములు ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ వెంకటేశ్వర శర్మ కర కమలములచే తనయుడు చందు స్వామి పర్యవేక్షణలో పంబ ఆరట్టు ఉత్సవం అంగరంగ వైభవంగా ఆదివారం జరిగింది. ఉదయం గణపతి హోమం నవాభిషేకాలు ఆవు పాలు ఆవు నెయ్యి తేనె పెరుగు కుంకుమ పసుపు విభూది గంధం మూలవిరాట్ అయ్యప్ప స్వామికి అభిషేకాలు చేశారు. ఆలయం నుండి ఉత్సవ మూర్తి అయ్యప్ప స్వామిని మేళ తాళాలతో భాజా భజంత్రీలతో ఊరేగింపుగా





బయలుదేరి సూర్యవంశం స్పిన్నింగ్ మిల్ పెద్ద చెరువులో అయ్యప్ప స్వామికి అఖండనీయాభిషేకం పంచామృతుల అభిషేకం దాతలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు కార్యదర్శి దిండిసత్యం ట్రెజరర్ శ్యామ్ ఘటాని ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్ చింతా రవి మంచుకొండ వినోద్ రావుల శ్రీధర్ మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్ బెలిదే వెంకటేష్ చందా మహేందర్ చీకటిమల్ల రాములు అల్లే నరేష్ సుధాకర్ స్వామి బెలిదే గణేష్ పోకల సోమన్న చంద్రశేఖర్ ఇరుకుల శ్రీనివాస్ అయ్యప్ప స్వాములు గురు స్వాములు మహిళా భక్తురాలు సుమారుగా 500 మంది ఈ కార్యక్రమాన్ని పాల్గొని దిగ్విజయం చేశారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## శంషాబాద్‌ను ప్రత్యేక జిహెచ్ఎంసీ జోన్‌గా ఏర్పాటు చేయాలి

**మంగళవారం 23న శంషాబాద్ బంద్‌కు జేఏసీ పిలుపు**

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య): శంషాబాద్‌ను ప్రత్యేక జిహెచ్ఎంసీ జోన్‌గా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో మంగళవారం (తేదీ 23)న శంషాబాద్‌లో స్వచ్ఛంద బంద్‌కు జేఏసీ పిలుపునిచ్చింది. ఇది రాజకీయ బంద్ కాదని, శంషాబాద్ ప్రజల భవిష్యత్తు కోసం చేపడుతున్న బంద్ అని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. ఈ బంద్‌కు మద్దతుగా అన్ని దుకాణాలు, వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, ఆటోలు, వాహనాలు స్వచ్ఛందంగా మూసి సహకరించాలని వారు ప్రజలను వినమ్రంగా కోరారు. శంషాబాద్ అభివృద్ధి, ప్రజల హక్కుల పరిరక్షణ కోసమే ఈ బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్తక-వ్యాపార సంస్థలు, చిరు వ్యాపారులు, కుల సంఘాలు, ఆటో-టాక్సీ సంఘాలు, విద్యా సంస్థలు సహా శంషాబాద్ ప్రజానీకం మొత్తం ఏకమై బంద్‌ను విజయవంతం చేయాలని జేఏసీ విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు దేవరపల్లి బుచ్చిరెడ్డి, కొనమొల్ల శ్రీనివాస్, దీప మల్లేష్, సీపీఐ పార్టీ నాయకుడు నర్రా గిరి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మంచర్ల మోహనరావు, రజక సంఘం నాయకుడు మెట్టు అశోక్, ముదిరాజ్ సంఘం నాయకుడు పాముల సురేష్ ముదిరాజు, ఎమ్మార్పీఎస్ నాయకుడు చిన్నగండు భాస్కర్, ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకుడు ఆనంద్, రాచమల్ల వర్ధన్, ఎస్ఎఫ్ఐ నాయకుడు ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతున్న మోజెస్ పాల్ రెడ్డి

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ సర్కిల్‌కు చెందిన కె. మోజెస్ పాల్ రెడ్డి అండర్-14 క్రికెట్‌లో అద్భుత ప్రతిభ కనబరుస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు. గౌతం మోడల్ స్కూల్‌లో విద్యనభ్యసిస్తున్న మోజెస్ పాల్ రెడ్డికి చిన్ననాటి నుంచే క్రికెట్‌పై మక్కువ ఉండగా, ఆయన తండ్రి రెవరెండ్ కె.సుందర్ పాల్ ప్రోత్సాహంతో క్రమబద్ధమైన శిక్షణ పొందుతున్నాడు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సహకారంతో పలు కీలక మ్యాచ్‌ల్లో పాల్గొన్న మోజెస్ పాల్ రెడ్డి, ఇటీవల ఆస్ట్రేలియాలో జరిగిన అండర్-14క్రికెట్ పోటీల్లో పాల్గొని తన ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో చాటుకున్నాడు.



ఇటీవల ఘటకేసర్‌లో నిర్వహించిన అంతర్ రాష్ట్ర స్కూల్ క్రికెట్ పోటీల్లో హర్యానా జట్టుతో జరిగిన మ్యాచ్‌లో మోజెస్ పాల్ రెడ్డి 25 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తున్న మోజెస్ పాల్ రెడ్డిని కుటుంబ సభ్యులు, స్నేహితులు, క్రీడాభిమానులు అభినందనలతో ముంచెత్తుతున్నారు.

## ఆడికే మహేందర్ ఆధ్వర్యంలో లక్ష్మీగూడాలో వెల్ఫేర్ అసోసియేషన్ 2026 క్యాలెండర్ విడుదల

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య): రాజేంద్రనగర్ నియోజకవర్గం, మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ లక్ష్మీగూడా పరిధిలోని మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2026కు సంబంధించిన క్యాలెండర్‌ను ఆదివారం ఘనంగా ఆడికే మహేందర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అసోసి





యేషన్ అధ్యక్షులు ఆడికే మహేందర్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధ్యక్షులు ఆడికే మహేందర్ మాట్లాడుతూ, సంఘ అభివృద్ధి, నివాసితుల సంక్షేమం కోసం వెల్ఫేర్ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. రానున్న సంవత్సరంలో కూడా కాలనీలో మౌలిక సదుపాయాల మెరుగుదల, సామాజిక కార్యక్రమాల నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మరియు కాలనీ పెద్దలు మహేందర్ సింగ్ ఠాగూర్, జ్ఞానేశ్వర్, సోమశేఖర్, ఆడికే భరత్ కుమార్, కిషన్ సింగ్, ఆంజనేయులు, శ్రీనివాస్, అంబదాస్ రెడ్డి, రామకృష్ణ, ఆడికే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.





# కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ తీవ్ర నిరసన

**ఉపాధి హామీ చట్టం పేరుమార్పు ప్రయత్నం గ్రామీణ భారతానికి అవమానం**

**గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలి**

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఈజిఎస్) పేరును మార్చాలన్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని అజీజ్‌నగర్ ఎక్స్‌రోడ్స్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు, ఏఐసిసి సెక్రటరీ మరియు సిడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి , షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. అలాగే కాంటెస్టెడ్ ఎమ్మెల్యేలు భీమ్ భరత్, జగదీశ్వర్ గౌడ్, కిచ్చన్న లక్ష్మారెడ్డి, ముద్దగొని రామ్మోహన్ గౌడ్, కార్పొరేషన్ చైర్మన్లు జ్ఞానేశ్వర్ ముదిరాజ్, జైపాల్, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు వేణు గౌడ్, రాష్ట్ర స్పోక్స్‌పర్సన్ గౌరీ సతీష్ కుమార్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జెక్కిడి శివచరణ్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, యూపీఏ ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్, యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ సంకల్పంతో గ్రామీణ పేదలకు గౌరవ ప్రదమైన ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు గణనీయంగా తగ్గాయని, నిరుపేద కుటుంబాలకు స్థిరమైన జీవనాధారం లభించిందని తెలిపారు.

మోదీ ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించాలను కోవడం గ్రామీణ భారతానికి అవమానమని, ఇది గ్రామీణ ఉపాధి హక్కును నిర్వీర్యం చేసే కుట్రగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని స్పష్టం చేశారు. మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని, లేకపోతే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. మోదీ ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించాలనుకోవడం గ్రామీణ భారతానికి అవమానమని, ఇది గ్రామీణ ఉపాధి హక్కును నిర్వీర్యం చేసే కుట్రగా కాంగ్రెస్ పార్టీ భావిస్తోందని స్పష్టం చేశారు. మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని, లేకపోతే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం తరపున మణికొండ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు జితేందర్ మెరుగు, మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, నాయకులు షేక్ హాజీ, మహేష్ పాల్గొన్నారు.

# పలు సమస్య మీద ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాలనీవాసులు

ఎల్‌బి నగర్, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):

చైతన్య పూరి డివిజన్ ప్రబాత్ నగర్ కాలనీ మరియు చుట్టుపక్కల కాలనీవాసులు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో మీ చొరవతో గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్ కోహెడకు అనంతరం బాట సింగారం తరలించి ఇక్కడి ప్రభుత్వ స్థలంలో టీమ్స్ పేరిట 28 అంతస్థుల మల్టీ స్పెషాలిటీ ప్రభుత్వ హాస్పిటల్ నిర్మించేందుకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారితో మీరు(సుధీర్ రెడ్డి) భూమి పూజ చేయడం జరిగిందని గుర్తు చేశారు. అప్పుడు మీరు చొరవ తీసుకొని హాస్పిటల్ సమీపంలోనే వెయ్యి చదరపు గజాల స్థలంలో పోలీస్ స్టేషన్ కోసం కేటాయించలని కోరడంతో వారు సానుకూలంగా స్పందించి మంజూరు చేయడం జరిగింది. అలాగే హాస్పిటల్ కు అనుసంధానంగా ఠాణ బిల్డింగ్, పార్క్, విద్యుత్ సబ్ స్టేషన్ కోసం స్థలం కేటాయించారు.

హాస్పిటల్ నిర్మాణ పనులు కూడా ప్రారంభించడం జరిగింది అని అన్నారు. కానీ ప్రస్తుత




ప్రభుత్వం14 అంతస్థులకు పరిమితి చేయడంతో పాటు పోలీస్‌స్టేషన్, పార్క్, విద్యుత్ స్టేషన్ కోసం కేటాయించిన భూమి ఇచ్చే అవకాశం లేదని ఇవ్వలేమని తెలిసింది. భవిష్యత్ నందు మంచి నీరు, విద్యుత్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలి అంటే ఆ భూమిలో మళ్ళీ యధాతధంగా నిర్మాణలు చేపట్టాలని వారు కోరారు. అలాగే మా యొక్కకాలనీ నందు ఉన్న మాధవరెడ్డి కమ్యూనిటి హాల్ చైతన్యపూరి పోలీస్ స్టేషన్ కోసం అధికారులు అడగడం జరుగుతుంది అని కావున ఆ నిర్ణయం విరమించు కోవాలని కోరారు.

అలాగే కొన్ని కాలనీల యందు రోడ్లు ధ్వంసం కావడం జరిగింది అని కావున నూతన రోడ్లు వేయాలని కోరారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఆ హాస్పిటల్ ప్రాంతంలో ఈ ప్రభుత్వం రద్దు చేసిన నిర్మాణల్లో భాగంగా కొన్ని రోజుల క్రితం స్థానిక ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు గారిని కలిసి హాస్పిటల్ పరిసరాల్లో రద్దు చేసిన వాటిని మంజూరు చేయాలని కోరడం జరిగింది అని గుర్తు చేశారు. తప్పకుండా హాస్పిటల్ పరిసరాల్లో నిర్మాణలు చేసే విధంగా ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. అలాగే మీ యొక్క కమ్యూనిటీ హాల్ నందు పోలీస్ స్టేషన్ విషయంలో పోలీస్ ఉన్నత అధికారులతో మాట్లాడడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే రోడ్ల విషయంలో జీ.హెచ్.ఏం.సీ. అధికారులచే మాట్లాడి నూతన రోడ్లు మంజూరు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బాల్ రెడ్డి, రమణారెడ్డి, గట్టుశ్రీను, జయశ్రీ, సుధాకర్, వెంకట్, రమణారెడ్డి, నాగేందర్, రాజేష్, చందు, రాజిరెడ్డి, పవన్, వీరన్న యాదవ్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.







# ప్రపంచ రెండవ మెడిటేషన్ దినోత్సవం సందర్భంగా ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో ధ్యాన కార్యక్రమం

**ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో 112 మంది ట్రైనీ డీఎస్పీలకు ధ్యాన శిక్షణ**

మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):

ప్రపంచ రెండవ మెడిటేషన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో ప్రత్యేక ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం వేళ అకాడమీ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి శ్రీనివాసన్ మాట్లాడుతూ, ధ్యానం మనిషి శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, అదే సమయంలో ప్రపంచ శాంతి సాధనకు కూడా దోహదపడుతుందని తెలిపారు. ముఖ్యంగా పోలీస్ వృత్తిలో నిరంతర ఒత్తిడితో పనిచేసే అధికారులు ధ్యానాన్ని నిత్యజీవితంలో భాగంగా చేసుకుంటే, వృత్తిపరంగా మరింత సమర్థవంతంగా, సమతుల్యంగా విధులు నిర్వహించగలరని ఆయన పేర్కొన్నారు. అకాడమీ డైరెక్టర్ అభిలాషబిస్ట్, ఐపీఎస్ ఆహ్వానం మేరకు ట్రైనీ డీఎస్పీలకు ఈ ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 112 మంది ప్రొబేషనరీ డీఎస్పీలు ఈ ధ్యాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో అకాడమీ తరపున ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు శ్రీనివాసన్, శ్రావణ్, స్రవంతిలకు వారి సేవలను గుర్తించి మెమెంటోలు ప్రదానం చేశారు. ధ్యానంపై అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులను అకాడమీ అధికా రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అవుట్‌డోర్ అసిస్టెంట్ డైరెక్టర్లు భరత్, రమణ, ఇండోర్ డీఎస్పీలు ఆదూరి శ్రీనివాసరావు, టి. శ్రీనివాసరావు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు మహేష్, ఫణి, క్వార్టర్ మాస్టర్ శ్రీనివాసరావు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

# "నేపథ్యం ఏదైనా... విజయం మీదే"

**పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్లగొండ,డిసెంబర్ 20 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడా పోటీల ముగింపు వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ ..ఒక వ్యక్తి నేపథ్యం వారి భవిష్యత్తును నిర్ణయించదని అన్నారు. ఇందుకు







ఉదాహరణగా, ఒక సాధారణ ఆటో డ్రైవర్ కుమారుడైన హైదరాబాద్ క్రికెటర్ మహమ్మద్ సిరాజ్ అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన తీరును వివరించారు. అలాగే క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ గొప్పతనాన్ని, క్రీడల పట్ల ఆయనకున్న అంకితభావాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు.

క్రీడల్లో గాయాలు సాధారణమని పేర్కొన్న ఆమె, 'న్యూరోప్లాస్టిసిటీ' అనే శాస్త్రీయ అంశం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. మెదడు శరీరం కష్టాలను తట్టుకుని, తిరిగి కోలుకుని కొత్త నైపుణ్యాలను ఎలా నేర్చుకోగలదో వివరించారు. అసిస్టెంట్ సెక్రటరీ ఖయ్యూం మాట్లాడుతూ..విద్యార్థులలో దాగి ఉన్న అంతర్గత ప్రతిభను వెలికితీసి, వారిని క్రీడా రంగంలో ప్రోత్సహించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

జాఫర్ మాట్లాడుతూ ..జీవితంలో గానీ, ఆటలో గానీ వెనుకబడినప్పుడు తిరిగి అంతే వేగంతో పుంజుకోవాలని, ఓటమి విజయానికి తొలిమెట్టు అని తెలిపారు. ఖ్వాజా ఫరీద్ మాట్లాడుతూ.. నల్గొండలో ఇన్‌స్టిట్యూట్ స్థాపన, అక్కడి మౌలిక సదుపాయాల గురించి వివరించారు. సంస్థ విద్యార్థుల అభ్యున్నతికి చేస్తున్న కృషిని కొనియాడారు. అనంతరం వివిధ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు జిల్లా కలెక్టర్, ఇతర అతిథులు బహు మతులు, మెడల్స్ ,ప్రశంసా పత్రాలను అందజేశారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**